బీఆర్ఎస్‌కే ఓటు వేయాలని నినదిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, తదితరులు

హాజరైన మైనార్టీ మహిళలు

బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- ముస్లింల సంక్షేమాన్ని కోరుకునేది బీఆర్ఎస్ మాత్రమే
- పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం

కోరుట్ల, మే 8: నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా పేర్కొన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడారు. ముస్లింల సంక్షేమాన్ని కోరుకునే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమే అని పేర్కొన్నారు. తెలంగాణలో ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కేసీఆర్ పాలనలోనే జరిగిందన్నారు. మైనార్టీలకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయి విద్యనందించిందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని, బీఆర్ఎస్‌పై అసత్య ప్రచారం చేస్తూ బద్నాం చేయాలని చూస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు ఫహీం, నాయకులు సజ్జు, బాబా, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

బాజిరెడ్డిని ఆశీర్వదించండి

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- రాయికల్ మండలంలో ప్రచారం

రాయికల్, మే 8: నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రజలను కోరారు. కిష్టంపేట, సింగరావుపేట్ గ్రామాల్లో బుధవారం ఆయన ఉపాధి హామీ కూలీలను కలిసి బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి, ఓటు అభ్యర్థించారు. అనంతరం రాయికల్ పట్టణంలో శ్రీ వేంకటేశ్వర విశ్వబ్రాహ్మణ సేవా సంఘం, విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం సభ్యులను ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి లోక బాపురెడ్డి కలిసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, ఎంపీపీ సంధ్యారాణి-సురేందర్ నాయక్, జడ్పీటీసీ అశ్వినిజాదవ్, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉదయ శ్రీలింగం గౌడ్, కౌన్సిలర్ కాంతారావు, కో-ఆప్షన్ సభ్యుడు మహేంద్రబాబు, మండలాధ్యక్షుడు కోల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, ప్యాక్స్ చైర్మన్ రాజలింగం, మండల కో-ఆప్షన్ సభ్యుడు ముకీద్, ఎంపీటీసీ సారిక-గంగాధర్, ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మల్లేశ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కిష్టంపేటలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెప్పాలి

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రజలను కోరారు. పట్టణంలో బుధవారం ఆయన నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి లోక బాపురెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ 420 అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. జగిత్యాలలో బీఆర్ఎస్ హయాంలో 24 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంలు నిర్మించినట్లు తెలిపారు. రాయికల్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి రూ. 80 లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. లక్ష ఎస్ఎఫ్‌టీతో జగిత్యాల చల్‌గల్ వ్యవసాయ మార్కెట్‌లో షెడ్డు నిర్మించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 142 చెరువుల్లో మిషన్ కాకతీయ ద్వారా పూడిక తీసినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో చెరువులకు కాలువలు అనుసంధానం చేసి సాగు నీరందించినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో చెక్‌డ్యాంలను నిర్మించడంతో భూగర్భ జలాలు పెరిగాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో వరద కాలువ జీవనదిలా మారిందన్నారు. ప్రస్తుతం వరద కాలువ రాళ్లు తేలి దయనీయంగా మారిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాల నియోజకవర్గంలో 20 వేల ఎకరాల్లో సాగు విస్తీర్ణం ఉండగా, ప్రస్తుతం 64 వేల ఎకరాలకు పెరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. రాయికల్‌లో గురువారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పర్యటనను విజయవంతం చేయాలని ప్రజలు, నాయకులను కోరారు. ఇక్కడ మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

పెగడపల్లి: సుద్దపల్లిలో మాట్లాడుతున్న కొప్పుల సతీమణి స్నేహలత

ధర్మపురి: పట్టణంలో ఓటు అభ్యర్థిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి

కొప్పులకు మద్దతుగా ప్రచారం

పెగడపల్లి, మే 8: పెగడపల్లి మండలం సుద్దపల్లి గ్రామంలో బుధవారం పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఆయన సతీమణి కొప్పుల స్నేహలత, మండల నాయకులు ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కొప్పుల చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. అలాగే, పెగడపల్లి, రాములపల్లి, ఐతుపల్లి గ్రామాల్లో కొప్పులకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు.

ధర్మపురి, మే 8: పట్టణంలోని 14, 15వ వార్డుల్లో పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా డీసీఎంఎస్ చైర్మన్ డా.ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, కౌన్సిలర్ విజయలక్ష్మి-లక్ష్మణ్, కోఆప్షన్ సభ్యుడు అలీం, నాయకుడు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం

మెట్‌పల్లి రూరల్: ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

మెట్‌పల్లి రూరల్, మే 8: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. మెట్‌పల్లి మండలం మేడిపల్లి, రాజేశ్వర్‌రావుపేట, చెర్లకొండాపూర్ గ్రామాల్లో బుధవారం ఆయన ఉపాధి హామీ కూలీలను కలిసి మాట్లాడారు. తెలంగాణ హక్కుల సాధన కోసం పోరాడేది కేవలం బీఆర్ఎస్ మాత్రమేనని చెప్పారు. కారు గుర్తుకు ఓటేసి నిజామాబాద్ ఎంపీగా బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ మారు సాయిరెడ్డి, ఎంపీటీసీ నోముల గంగాధర్, మాజీ సర్పంచులు పీసు తిరుపతిరెడ్డి, కాట శ్రీధర్, సత్యనారాయణ, నాయకులు ప్రతాప్‌రెడ్డి, శంకర్ తదితరులున్నారు.

బీడీ కార్మికుల కడుపుకొడుతున్నరు.

మారుతీనగర్, మే 8: కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు పింఛన్లు ఇవ్వకుండా బీడీ కార్మికుల కడుపు కొడుతున్నాయని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల ఆరోపించారు. మహిళలకు మాయమాటలు చెప్పి ఓట్లేయించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. మెట్‌పల్లిలోని బీఆర్ఎస్ ఆఫీసులో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధిని విస్మరించి, ఇండ్లు కట్టిస్తానని మోసం చేసిన అర్వింద్‌కు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. నిత్యం అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేసే నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో ఆరు గ్యారెంటీలు అటకెక్కాయని దుయ్యబట్టారు. 'డిసెంబర్‌లో పెద్దమ్మ రూ.2500 తీసుకో' అంటూ మురిపించిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు ముఖం చాటేశాడన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్‌రావు, సుజాత, బీఆర్ఎస్వై నేత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్: రేచపల్లిలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

మెట్‌పల్లి రూరల్/కోరుట్ల/సారంగాపూర్, మే 8: మెట్‌పల్లి మండలం జగ్గసాగర్, మెట్లచిట్టాపూర్, ఆత్మకూర్, తదితర గ్రామాల్లో నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. జగ్గసాగర్‌లో వ్యాపారులను, ఉపాధి కూలీలను కలిసి ఓటు అభ్యర్థించారు. బీఆర్ఎస్ నాయకులు పుల్ల జగన్‌గౌడ్, నర్సింలు, రంగు మహేశ్, రాజేశ్, వెంకటేశ్, రాజిరెడ్డి, శేఖర్ పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలో నాయకులు నగేశ్, అస్లాం, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, మాజీ ఎంపీపీ రమణ, నాయకులు గుర్రాల రాజేందర్ రెడ్డి, నారపాక రమేశ్, శీలం రమేశ్, రామకిష్టు గంగాధర్, గాజర్ల రాంచంద్రం గౌడ్, మధుకుమార్, నల్లమైపాల్ రెడ్డి, సంతోష్, ఎలగందుల అశోక్, సుమన్ గౌడ్, ఏలూరి గంగారెడ్డి, అనంతుల గంగారెడ్డి, సాయిని తిరుపతి, రమేశ్, గంగాధర్, బందెల రవి, జగన్, మహేశ్, రాజు, శేఖర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో సర్కారు విఫలం

- బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మల్లాపూర్, మే 8: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. ముత్యంపేట, మొగిలిపేట, రాఘవపేట గ్రామాల్లో బుధవారం ఆయన ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ, రైతుల సమస్యలను కాంగ్రెస్ సర్కార్ పట్టించుకోవడం లేదన్నారు. బాజిరెడ్డిని నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి, ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కాటిపల్లి సరోజన, జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, వైస్ ఎంపీపీ నాగేశ్, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, RAVULAPELLY NIRUPA R/o H.No. 6-5-165, BRAHMANA WADA, JAGITYAL, TS. I have Changed My Name As **RAVULAPELLY VASUDHA** W/o. RAVULAPELLY SHESHACHALAM
NT-327815

★**I, BABLEKAR NIRUPA,** R/o. 6-5-165, BRAHMANA WADA, JAGITYAL, TS. I have Changed My Name As **RAVULAPELLY VASUDHA** W/o. RAVULAPELLY SHESHACHALAM.
NT-327815

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కొనుగోలు కేంద్రాల పరిశీలన

సారంగాపూర్, మే 8: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఏపీఎం రాజయ్య పరిశీలించారు. సారంగాపూర్ మండలంలోని ఎనిమిది సెంటర్లలో 17,361 క్వింటాళ్లు, బీర్‌పూర్ మండలంలోని మూడు సెంటర్లలో 6,107 క్వింటాళ్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమాల్లో ఐకేపీ సిబ్బంది, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

రాజ్యాంగం, రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర

పెగడపల్లి, మే 8: రాజ్యాంగం, రిజర్వేషన్లు రద్దు చేసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ కుట్ర పన్నాయని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ గజ్జెల కాంతం ఆరోపించారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం, రిజర్వేషన్లు రద్దు చేస్తే దేశంలోని 80 శాతం మంది ప్రజలకు నష్టం జరుగుతుందని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మనుగడ లేకుండా పోతుందని పేర్కొన్నారు.

రెడ్ క్రాస్, రెడ్ క్రెసెంట్ దినోత్సవం

జగిత్యాల, మే 8: పట్టణంలోని టీఆర్‌నగర్‌లో గల బస్తీ దవాఖానలో బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్, రెడ్ క్రెసెంట్ దినోత్సవం నిర్వహించారు. అలాగే, మొబైల్ మెడికేర్ యూనిట్ వైద్య శిబిరం నిర్వహించారు. వెటర్నరీ ఏడీ బోనగిరి నరేశ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కుందారపు లక్ష్మీనారాయణ, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, మంచాల కృష్ణ, బస్తీ దవాఖాన వైద్యుడు డా.సందీప్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో బడిబాట ర్యాలీ

కథలాపూర్, మే 8: మండలంలోని చింతకుంట, బొమ్మెన గ్రామాల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు బుధవారం బడిబాట ర్యాలీ నిర్వహించారు. స్కూల్‌కాంప్లెక్స్ హెచ్ఎం అర్జున్, హెచ్ఎంలు అంబటి రవి, వేణుగోపాల్, శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

రాయికల్, మే 8: పట్టణానికి చెందిన యూత్ నాయకుడు సుంకె వంశీ బుధవారం కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పట్టణానికి చెందిన బొమ్మకంటి నాగరాజు తండ్రి శంకరయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎన్నికల ఇన్‌చార్జి లోక బాపురెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, వైస్ చైర్‌పర్సన్ గండ్ర రమాదేవి, జడ్పీటీసీ జాదవ్ అశ్విని, కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, యూత్ నాయకులు రామ్మూర్తి, అనిల్, బాబా, తదితరులున్నారు.

మల్యాల, మే 8: ఓబులాపూర్‌లో జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ సుభాన్, సహకార సంఘం మాజీ చైర్మన్ అల్లూరి అనిల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పొన్నం మల్లేశం-సరోజన, పీఏసీఎస్ డైరెక్టర్ బూసి గంగాధర్ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

కథలాపూర్, మే 8: మండల కేంద్రంలోని అంబేద్కర్ మాదిగ సంఘానికి చెందిన యంగ్‌మెన్ సొసైటీ సభ్యులు సుమారు 100 మంది బుధవారం రాత్రి మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు లోక బాపురెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఎంపీ ఎన్నికల్లో వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా బీఆర్ఎస్‌లో చేరినట్లు యువకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కథలాపూర్: యువకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ బాపురెడ్డి

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- సివిల్ సప్లయ్ కార్పొరేషన్ కమిషనర్ డీఎస్ చౌహాన్

సివిల్ సప్లయ్ కార్పొరేషన్ కమిషనర్ డీఎస్ చౌహాన్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న రైస్‌మిల్లర్లు, తదితరులు

జగిత్యాల, మే 8: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సివిల్ సప్లయ్ కార్పొరేషన్ కమిషనర్ డీఎస్ చౌహాన్ అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై బుధవారం ఆయన జిల్లా అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, జిల్లాలో అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలని, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలించాలని ఆదేశించారు. సమావేశంలో కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్ రాంబాబు, సివిల్ సప్లయ్ డిప్యూటీ మేనేజర్ (మార్కెటింగ్) అభిషేక్ సింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు

మల్యాల, మే 8: కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు సివిల్ సప్లయ్ కార్పొరేషన్ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు. రామన్నపేట, మల్యాలలోని కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లయ్ కార్పొరేషన్ కమిషనర్ మాట్లాడుతూ, తేమశాతం వచ్చిన ధాన్యం తూకం వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. కాగా, రామన్నపేటలో తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేయకుండా, లారీలు రాలేవని ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ రాంబాబుకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఆర్డీవో సంపత్ రావు, డీఎస్‌వో వెంకటేశ్వర రావు, డీఏవో హాథి రావు, జిల్లా వ్యవసాయాధికారి వాణి, డీపీఎం విజయభారతి, రైతులు పాల్గొన్నారు.

సివిల్ సప్లయిస్ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన ఎస్పీ

జగిత్యాల కలెక్టరేట్, మే 8: పట్టణంలో సివిల్ సప్లయ్ కార్పొరేషన్ కమిషనర్ డీఎస్ చౌహాన్ బుధవారం జిల్లాకు రాగా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

వైద్యుడిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

జగిత్యాల అర్బన్, మే 8: కోరుట్ల ప్రభుత్వ దవాఖానలో వైద్యుడిపై దాడి చేసిన వారిని అరెస్టు చేసి, వైద్యుడిని విధుల్లోకి తీసుకోవాలని ఐఎంఏ జగిత్యాల అధ్యక్షుడు డా. తాటిపాముల సురేశ్‌కుమార్ డిమాండ్ చేశారు. కోరుట్ల ప్రభుత్వ దవాఖానలో వైద్యుడు డా. శ్రవణ్, సిబ్బందిపై దాడికి నిరసనగా ఐఎంఏ జగిత్యాల, గవర్నమెంట్ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి డా. అజయ్‌రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మేడిపల్లి, మే 8: మేడిపల్లి మండలం కట్లకుంట జడ్పీ ఉన్నత పాఠశాలలో 2007-08 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

కథలాపూర్, మే 8: అంబారిపేట జడ్పీ హైస్కూల్ 2009-10 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు గ్రామ శివారులోని ఓంకారేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి శాలువాలతో సన్మానించారు.

నగదు పట్టివేత

మెట్‌పల్లి, మే 8: పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద బుధవారం పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఎలాంటి ఆధారాలు లేకుండా రెండు ద్విచక్ర వాహనాల్లో తీసుకెళ్తున్న రూ. 3.30 లక్షల నగదును పట్టుకున్నట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

కార్యవర్గం

మల్లాపూర్, మే 8: మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం-1 నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొంతి సుభాష్, ఉపాధ్యక్షుడిగా పొలాస రాజన్న, కోశాధికారిగా శ్రీరాముల శ్రీకాంత్‌తో పాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఆర్థిక సాయం

కోరుట్ల రూరల్, మే 8: మాదాపూర్ గ్రామానికి చెందిన మహ్మద్ నబీ ఇటీవల సౌదీ అరేబియాలో మృతి చెందాడు. గ్రామానికి చెందిన ఆదర్శయూత్ సభ్యులు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.85016 అందజేశారు. ఆదర్శయూత్ సభ్యులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, సహకార సంఘం అధ్యక్షుడు ఆదిరెడ్డి, ఆదర్శయూత్ అధ్యక్షుడు కాశిరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

అడవులను సంరక్షించాలి

రాయికల్, మే 8: అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డీఎఫ్‌వో వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అల్లీపూర్ గ్రామంలోని అటవీని బుధవారం ఆయన సందర్శించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్వో ప్రణీత్ కౌర్, డిప్యూటీ ఎఫ్ఆర్వో రవికుమార్, ఎఫ్‌బీవో నరేశ్ పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ గడువు పొడిగింపు

జగిత్యాల, మే 8: ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ గడువును ఈ నెల 10వ తేదీ వరకు పొడిగించిందని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

కోరుట్ల, మే 8: ఉగ్రవాద సంస్థలన్నీ కాంగ్రెస్ గెలువాలని కుటిల ప్రయత్నం చేస్తున్నాయని, హిందువులు అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. సోషల్ మీడియాలో నిషేధిత సిమీ అనే సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని తీర్మానం చేసిందన్నారు.

కాంగ్రెస్, బీజేపీల మాటలు నమ్మవద్దు

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల రూరల్, మే 8: కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత మాటలను ప్రజలు నమ్మవద్దని, బీఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్, వంజరిపల్లి గ్రామాల్లో బుధవారం ఆమె స్థానిక నాయకులతో కలిసి నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలను కలిసి ఓటు అభ్యర్థించారు.కార్యక్రమంలో నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, సరోజన-మల్లారెడ్డి, జరిత గంగారాం, కుడుకల లక్ష్మణ్, రాజనర్సయ్య, గంగారెడ్డి, తిరుపతి రెడ్డి, పులి తిరుపతి, మల్లేశం, రాజిరెడ్డి, జలందర్ రెడ్డి, లచ్చన్న, గంగారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంట్రోల్ రూం ఏర్పాటు

జగిత్యాల, మే 8: ఈదురుగాలులు, వర్షాలతో తలెత్తే సమస్యల పరిష్కారానికి జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యుత్ అధికారి సత్యనారాయణ తెలిపారు. జిల్లా కేంద్రంలోని జగిత్యాల సర్కిల్ కంట్రోల్ రూమ్ నంబర్ 79016 28366, జగిత్యాల డివిజన్ పరిధిలోని కంట్రోల్ రూమ్ నంబర్ 94408 11398, మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని కంట్రోల్ రూమ్ నంబర్ 79016 78208, అలాగే టోల్ ఫ్రీ నంబరు 1800 4250028కు లేదా 1912కు ఫోన్ చేయాలని సూచించారు.

స్వగ్రామానికి యువకుడి మృతదేహం

సారంగాపూర్, మే 8: బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామానికి చెందిన బండ్ర రాజేశ్ (28) ఆరేళ్ల క్రితం దుబాయ్ వెళ్లి డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. నెల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, చికిత్స పొందుతూ గత నెల 27న మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా, మృతదేహం బుధవారం స్వగ్రామానికి రావడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

ప్రశ్నించే గొంతుకను గెలిపించాలి

కొడిమ్యాల: మండల కేంద్రంలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మేడిపల్లి/కొడిమ్యాల, మే 8: పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుక బోయినపల్లి వినోద్‌కుమార్‌ను కరీంనగర్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు కోరారు. భీమారం మండలం ఒడ్యాడ్ గ్రామంలో బుధవారం ఆయన ఉపాధి హామీ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం లింగంపేట, మన్నెగూడెం, తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు, ఎంపీటీసీ చెన్నమనేని రమ్య, అజిత్‌రావు, మాజీ సర్పంచులు బుడుత జయశ్రీ, శ్రీనివాస్, బాలసాని లహరిక, మారుతి గౌడ్, నాయకులు మంతెన రాజేందర్, లోక జలపతిరెడ్డి, కంచి శంకర్, గంగం ఆనందరెడ్డి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. కొడిమ్యాలలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, యూత్ మండలాధ్యక్షుడు గడ్డం లక్ష్మారెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.